ప్రజాశక్తి

శనివారం 25 మార్చి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







డిఆర్ఒ రామిశెట్టి శ్రీలతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

సమన్వయంతో

జిల్లా అభివృద్ధికి కృషి

డిఆర్ఒగా రామిశెట్టి శ్రీలత బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉన్నతాధికారులను సమన్వయం చేస్తూ జిల్లా అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని జిల్లా రెవెన్యూ అధికారి రామిశెట్టి శ్రీలత పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారిగా ఆమె శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారులను సమన్వయం చేస్తూ జిల్లా అభివద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. గుండ్లకమ్మ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా శ్రీలత గతంలో జిల్లాలో పనిచేశారు. డిఆర్ఒగా బాధ్యతలు స్వీకరించిన శ్రీలతకు కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిఆర్ఒ శ్రీలతను ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు ఆర్‌విఎస్ కృష్ణమోహన్, కలెక్టరేట్ అధ్యక్షులు ఊతకోలు శ్రీనివాసరావు, కార్యదర్శి వెంకటేశ్వరరాజు, కలెక్టరేట్ ఏఒ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా సమస్యలపై చర్చ ఏదీ?



- ముగిసిన అసెంబ్లీ సమావేశాలు
- జీవో నెంబర్ 1 రద్దు ఆందోళనలో ప్రతిపక్షం
- అంగన్‌వాడీల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీల గళం
- 'వెలిగొండ'కు రూ.101 కోట్లు మాత్రమే కేటాయింపుపై పట్టించుకోని పాలకపక్షం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నాటితో ముగిశాయి. సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లాకు ఏం దక్కిందనేది పరిశీలిస్తే సాధారణ సంక్షేమ పథకాలకు కేటాయింపులు తప్ప కీలకమైన ప్రాజెక్టులకు నిధుల్లేవు. ముందుకు వచ్చిన సమస్యలపై చర్చ లేదు. జిల్లా ఎమ్మెల్యేలు గళం విప్పిన పరిస్థితి లేదు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం అరుదుగా రాగా.. అవకాశం ఉన్న పాలకపక్ష ప్రజాప్రతినిధులు మాత్రం మౌనం దాల్చారు. రాష్ట్రస్థాయి చర్చల్లో ఒకరిద్దరు ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడారు. అంతేతప్ప జిల్లా సమస్యలపై ఒక్కరు కూడా చర్చలో పాల్గొనలేదు. మాట్లాడేందుకు సాహసం చేయలేదు.

జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.101 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ ఏడాది దీనిని ప్రారంభిస్తామని సిఎం జగన్ కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో వెలిగొండకు కేటాయించిన నిధులు చాలా నామమాత్రంగానే ఉన్నాయి. దీనిని పూర్తిచేయడానికి అవసరమైన కేటాయింపులు లేవు. గతేడాది బడ్జెట్‌లోనే రూ.856 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది మరీ దారుణంగా కోత పెట్టారు. నిర్వాసితులకే రూ.1200 కోట్లకు పైగా ప్యాకేజీలకు ఇవ్వాల్సి ఉంది. ముంపు గ్రామాల్లో నిర్వాసితులు ప్యాకేజీల కోసం ఎదురుచూస్తున్నారు. దీనిపై మంత్రి ఆదిమూలపు సురేష్ గానీ, పశ్చిమ ప్రాంత ఎమ్మెల్యేలు గానీ మాట్లాడలేదు. కనీసం సిఎం జగన్‌ను కలిసి నిధుల కోసం ప్రయత్నం కూడా చేయలేదు. అందరూ మౌనం దాల్చారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకూ నిధులు నామమాత్రంగానే చూపారు. ఇంకా తాగునీటి పథకాలకు నిధుల కేటాయింపులు లేవు. ట్యాంకర్ల ద్వారా నీటిని అందించిన వారికి బిల్లులు రూ.కోట్లలోనే ఇవ్వాలి. వీటిపైనా స్పష్టత లేదు. మరో వైపు వేసవి కూడా వస్తోంది. రెండు నెలల క్రితం వచ్చిన మాండూస్ తుఫాను బాధితులను ఇంత వరకూ ఆదుకోలేదు. పొగాకుతో పాటు అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయి. రూ.500 కోట్లకు పైగానే నష్టం జరిగింది. రైతులకు పరిహారంపై చర్చ ▶ 2లో

పొలంలో నీళ్లు..రైతుకు కన్నీళ్లు

- నిండా మునిగిన వేరుశనగ రైతులు
- ఆరుగాలం కష్టం నీటి పాలు
- వందలాది ఎకరాల్లో కుళ్లిపోతున్న పంట
- ఎండిపోతున్న మినుము



నీట మునిగిన మినుము పొలం ఎండిపోతున్న దృశ్యం



వేరుశనగ పొలంలో నిలిచి ఉన్న నీరు, కుళ్లిపోయిన వేరుశనగ కాయలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఆరుగాలం కష్టపడిన వేరుశనగ రైతులు నష్టాల కడలిలో చిక్కుకుపోయారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలువలు పొంగడంతో పాటు పల్లపు చేలల్లో నీళ్లు నిలబడటంతో నీటిలోనే వేరుశనగ కాయలు కుళ్లిపోయి, పొలమంతా బురదమయంగా మారిపోయింది. మండల పరిధిలోని ఆరేపల్లి పంచాయతీ పరిధిలోని ఊసవారిపాలెం, ఆరేపల్లి, ఆరుంబాక పంచాయతీ పరిధిలోని పులిగడ్డ వారిపాలెం, పోదిలవారిపాలెం, కామినేనివారి పాలెం, అరుంబాక, ఏమినేనివారిపాలెం, బలుసుల పాలెం, తూర్పు పాలెం, చెరుకుపల్లి, గుళ్లపల్లి, పొన్నపల్లి, నడింపల్లి గ్రామాల పరిధిలో వేలాది ఎకరాల్లో వేరుశనగ పంట వేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పల్లపు చేలు, కాలువ వెంబడి చేలు భారీ నష్టాలకు గురయ్యాయి. ముఖ్యంగా చేను చూస్తే పైకి పచ్చగా నిగనిగలాడుతుండగా లోపల మాత్రం వేర్లు కుళ్లిపోయి వేరుశనగ కాయలు పాడైపోతున్నాయి. మొదటి రోజున కురిసిన వర్షానికి అంతగా ఇబ్బంది లేకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకోగా.. బుధ, గురువారాలలో కురిసిన భారీ వర్షాలకు వేరుశనగ చేలు ఇప్పుడిప్పుడే పైరు వడలిపోయి కుళ్లిపోతున్నాయి. ఎకరానికి రూ.70 వేల వరకు ఖర్చు చేశామని, పెట్టిన పెట్టుబడిలో రూపాయి కూడా వచ్చే అవకాశం లేదని.. చేను మొత్తం దున్ని వేయాలని ఆరేపల్లి సర్పంచ్ మొగలిపువ్వు కోటేశ్వరరావు తెలిపారు. మినప చేలు సైతం నీటి ఉరకతో నిండిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారాన్ని అధికారులకు తెలియజేశామని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

నష్టం వివరాలు ఉన్నతాధికారులకు పంపుతాం ఏవో గంగాధర్

రైతులకు పంట నష్టం గురించి చెరుకుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి టి.బాలాజీగంగాధర్ మాట్లాడుతూ పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. అధికారుల స్పందనను అనుసరించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఇల్లు కట్టకపోతే

పట్టా రద్దు చేస్తాం..

- జగనన్న కాలనీ గృహాలు వేగవంతం చేయాలి
- సచివాలయం ద్వారా అన్ని సేవలూ అందించాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు పూర్తి చేయకపోతే పట్టాలు రద్దు చేసేందుకు సిద్ధమవుతామని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాడు శింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి పంచాయతీలోని నర్రవారిపాలెంలో జగనన్న కాలనీని పరిశీలించారు. అక్కడ లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ప్రతిఒక్కరూ జగనన్న కాలనీ లేఔట్‌లో పట్టాలు పొందిన వారందరూ గహాలు వెంటనే మొదలుపెట్టాలన్నారు. అలా మొదలుపెట్టని గహాలను పరిశీలించి.. పట్టాలు రద్దు చేసి.. మరొకరికి పట్టాలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తామని వివరించారు. అన్ని అవకాశాలు కనిపిస్తున్న జగనన్న కాలనీలో గహ నిర్మాణాలు కట్టుకున్నందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని సూచించారు. కొత్తపట్నం, చీమకుర్తి, బింగినపల్లి గ్రామాల్లో ఎస్టీల కోసం గహాలు కట్టించేందుకు అధికారులతో సమావేశమై కట్టిచ్చే విధంగా ప్లాన్ చేస్తామన్నారు. అనంతరం పాకల రైల్వే గేటు వద్ద స్థలాలను పరిశీలించి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని సూచించారు. అనంతరం పాత శింగరాయకొండ సచివాలయాన్ని సందర్శించి అక్కడ సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. గ్రామ సచివాలయాల్లో అన్ని సేవలు వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు ప్రతి సేవకు బయటకు అనేది ▶ 2లో

జిల్లా సమస్యలపై చర్చ ఏదీ?

(మొదటిపేజీ తరువాయి)

లేదు. పాలకపక్షం నుంచి ఎవరూ దీనిపై స్పందించ లేదు. ఈ వారంలోనూ అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. అయితే నష్టాలను అంచనా వేయాలని సిఎం జగన్ ఆదేశించారు. తడిచిన పంటలను కొనుగోలు అంశం సభలో ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. దీనిపైనా చర్చ లేదు. రహదారులు, మౌలిక వసతులకు నిధులు లేవు. చేసిన పనులకు బిల్లులు లేవని గగ్గోలు పెడుతున్నారు. పంచాయతీల్లో పైసా లేదు. వీటిపై కనీసం ఒక్కరు కూడా మాట్లాడలేదు. ఇంకా ఉపాధి ప్రాజెక్టుల ఊసే లేదు. ఉన్న ప్రాజెక్టుల పూర్తికి స్పష్టత లేదు. కొత్తగా ఎటువంటి పనులు చేపట్టేదీ స్పష్టత లేదు. కేవలం సంక్షేమ పథకాలు వాటికి కేటాయింపులే కీలకంగా మారాయి. ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు ఎటువంటి ప్రత్యామ్నాయాలు బడ్జెట్‌లో చూపలేదు. అన్ని రాజకీయపార్టీలు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఇక ప్రతిపక్షం నుంచి ఉన్న ఎమ్మెల్యేలు పలు అంశాలపై మాట్లాడేందుకు ప్రయత్నం చేశారు. ప్రశ్నోత్తరాల రూపంలో కొన్ని సమస్యలను ముందుగానే స్పీకర్‌కు పంపారు. కొన్ని చర్చకు వచ్చాయి. ఇక జీవో నెంబరు 1 రద్దు కోసం తెలుగుదేశం ఎమ్మెల్యేలు పట్టుపట్టారు. అక్కడ జరిగిన ఘర్షణల్లో కొండపి ఎమ్మెల్యే స్వామిపై దాడి జరిగింది. రాష్ట్ర స్థాయిలో ఈ ఘటన చర్చకు దారితీసింది. ఇక మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రమణ్యంతో పాటు అందరూ ప్రస్తుతం ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని కోరారు. వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. పలు సమస్యలను మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రస్తావించారు.

ఇల్లు కట్టకపోతే పట్టా రద్దు చేస్తాం.

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లకుండా ఇక్కడ నుంచే చేయాలని వారికి వివరించారు. అనంతరం పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. ఇక్కడ ఆర్ట్స్ గ్రూపులు మాత్రమే ఉన్నాయని సైన్స్ గ్రూపులు లేనందువల్ల విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నామని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దష్టికి తీసుకువచ్చారు స్పందించిన ఆయన వెంటనే ఉన్నతాధికారితో మాట్లాడి బైపీసీ ఎంపీసీ గ్రూపులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, గహ నిర్మాణ శాఖ పీడీ ఈ పేరయ్య, గహనిర్మాణశాఖ ఈఈ పి.ప్రసాద్, డిఈ జయరాం, డిఎల్‌డివో పద్మ, తహశీల్దార్ సిహెచ్ ఉష, ఎంపిడిఒ షేక్ జమీవుల్లా, మండల విద్యాశాఖ అధికారి బి.శివనారాయణ, ఏఈలు కోటా శ్రీహరి, కిషోర్‌బాబు, నాగరాజు, శింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు, కార్యదర్శి పి.కష్ణవేణి ఉన్నారు.

అనాగరిక ఉత్తర్వులకు ఖండన

పొదిలి : కోర్టు తీర్పును సాకుగా చూపి ఆగమేఘాల మీద రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిగా లోక్‌సభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రెటరీ త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సైదా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సైదా మాట్లాడారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశరాజకీయాలలో కొత్త ఒరవడిని సృష్టించుకున్న రాహుల్ గాంధీ దెబ్బకు భయపడే బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఒడిగట్టిందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చని అని తెలిపారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమేనని తెలిపారు. బిజెపి రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థి నుంచి తప్పించడం కోసమే ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు వేసిందని తెలిపారు. ఇలాంటి కుట్రలకు, కుతంత్రాలకు కాంగ్రెస్ భయపడదని తెలిపారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

మండల పరిధిలోని బి.మాచవరంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తణప్రాయంగా అర్పించిన మహోన్నత వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, స్థానిక నాయకులు పూరిమిట్ల కష్ణ, అన్నవరపు కోటేష్, ఆదెమ్మ, జయ, రమణ పాల్గొన్నారు. మండల పరిధిలోని మైనంపాడు, యెండ్లూరు గ్రామాల్లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు కార్పొరేట్, మతోన్మాద నిరంకుశ కోరల్లో చిక్కుకుని నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానికాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించడం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికై కదిలి పనిచేస్తామని,కార్మిక వర్గ నాయకత్వంలో సమసమాజ నిర్మాణానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు కె.హనుమంతరావు, ఎ. భగత్ సింగ్,కె.జయరాం,షేక్ కమాల్, నాయబ్, ఎన్.శ్రీను ,కె.పోతగిరి,ఎ.శ్రీను, జివి. సుబ్బారావు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

వైసిపికి రోజులు దగ్గర పడ్డాయి : టిడిపి

ప్రజాశక్తి-మార్కాపురం

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు విసిగిపోయారని, దీని ఫలితమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఓటమి పాలైనట్లు టిడిపి ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ ఎద్దేవ చేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందనేందుకు ఈ ఫలితాలు సంకేతాలన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను పట్టించుకోలేదని తెలిపారు. అదేవిధంగా ఆ పార్టీ మంత్రులను, ఎమ్మెల్యేలను కూడా పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగులు పట్టభద్ర ఎన్నికల్లో దెబ్బకొడితే... వైసిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లో దెబ్బకొట్టారన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గమ్మళ్లపాలెంలో కాఫీ విత్ క్లాప్ మిత్ర

కొత్తపట్నం : జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గమళ్లపాలెం గ్రామపంచాయతీ ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్‌లో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తడి,పొడి చెత్తలను వేరు చేసే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుజాత, విస్తరణ అధికారి బాల చెన్నయ్య , గ్రామ సర్పంచి బలగాని రమణమ్మ , గ్రామ పెద్ద బలగాని నారాయణ ,పంచాయతీ కార్యదర్శి బాలాజీనాథ్, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ర్యాలీ

యర్రగొండపాలెం : ప్రజలు కోసం కేసులు ఎదుర్కోవడం, జైళ్లకు వెళ్లడం రాహుల్ గాంధీ కుటుంబానికి కొత్తేమీ కాదని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు తెలిపారు. రాజీవ్‌గాంధీని అరెస్టు చేయడానిన నిరసిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ చేస్తున్న అవినీతి అక్రమాలను రాహుల్ గాంధీ ఎదురిస్తున్నాడనే అక్కసుతో రెండేళ్ల జైలు శిక్ష పడేలా న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తి రాహుల్ కాదని, ఆయన తండ్రి, తాత, ముత్తాతలంతా ప్రజల కోసం జైలు జీవితం గడిపినవారేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సెక్రెటరీ అన్నలదాసు ప్రవీన్‌కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దుగ్గెంపూడి బాలకష్ణారెడ్డి, సోషల్ మీడియా నియోజక వర్గ కన్వీనర్ సొంటి శ్రీనివాసరెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు అబ్దుల్‌కలామ్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

మద్దిపాడు : పశువుల్లో గాలి కుంటూ వ్యాధి నివారణకు తప్పని సరిగా టీకాలు వేయించాలని మద్దిపాడు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి, రామారావు తెలిపారు. గేదెలకు గాలికుంటు వ్యాధి సోకితో పాల ఉత్పత్తి తగ్గిపోతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఆరునెలకు ఒకసారి పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకా వేయించాలన్నారు.



ప్రాజెక్టుల ప్రదర్శనలో విద్యార్థులు

అలరించిన సైన్సు ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ అలరించింది. ఈ కార్యక్రమంలో కష్ణవేణి టాలెంట్ స్కూల్స్, మాస్టర్ మైండ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మిస్టర్ రాజు సంగానీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు దాదాపు 150 రకాల సైన్సు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు మాస్టర్ మైండ్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, స్కూల్స్ బిజినెస్ డెవలప్‌మెంటో మేనేజర్ రామకష్ణ, స్కూల్స్ డైరెక్టర్ హరీష్ చంద్ర, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కష్ణ, వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఇన్‌ఛార్జి రెహమాన్, సైన్స్ టీచర్ రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమతుల్య ఆహారం అందిచాలి

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని బుడ్డారెడ్డిపల్లి, దివాకరపురం గ్రామాల్లో పోషణ ఫక్వాడ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జరీనా మాట్లాడుతూ 2 నుంచి ఏడు సంవత్సరాల లోపు పిల్లలకు సమతుల్య ఆహారాన్ని అందించాలన్నారు. కిశోర బాలికలు తగు జాగ్రత్తలు తీసుకొని రక్త హీనత లేకుండా చూసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ షకీలా, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఉద్యోగుల పెండింగ్ పీఆర్‌సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిహెచ్ సురేష్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యమ కార్యాచరణ మేరకు వర్క్ టూ రూల్ పాటిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాయం వద్ద జిల్లా సర్వే డిపార్ట్‌మెంట్, స్టాటిస్టికల్ సివిల్ సప్లయిస్, రెవెన్యూ, సమాచార శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ట్రెజరీ కార్యాలయ ఉద్యోగులతో నల్ల రిబ్బన్లు ధరించి 5 గంటలకల్లా విధులు ముగించి నిరసన ప్రదర్శనతో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాలకు తిరిగి అందరు ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొని ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు పనులు నిలిపివేయాలని కోరారు. కలెక్టరేట్ యూనిట్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మహబూబ్ బాషా, ఆర్ సుమంత్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఉండి మన మన హక్కులను, మనకు రావలసిన బకాయిలను సాధించుకుందామని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించే వరకూ ఈ పోరాటం ఆగదని తెలిపారు. ఉద్యోగుల పెండింగ్, ఇతర బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేసి సిపిఎస్ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి రాష్ట్ర ఉద్యోగులు అందరికీ పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు కేటాయించిన బడ్జెట్‌లోని మొత్తాలను సకాలంలో ఎందుకు చెల్లించదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా సహాధ్యక్షులు బి సుశీల, జిల్లా ప్రచార కార్యదర్శి డి అర్జున్, జిల్లా కోశాధికారి బి ఓంకార్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, కె విజయ్, జి అనిత, కె సత్యమంగలాంబ, మాధురి, రేఖ, యమున తదితర డిపార్ట్‌మెంట్ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు

పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-రేపల్లె

వేసవి దృష్ట్యా పశు సంరక్షణపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కైతేపల్లి గ్రామంలో గ్రామంలోని ఉచిత మెగా పశు వైద్య శిబిరం రేపల్లె నియోజకవర్గ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మండలి అంజయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. వేసవిలో పశువులు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే ఎండలో ఎక్కువ సమయం ఉంచరాదని సూచించారు. వడదెబ్బకు గురి కాకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలు వస్తే వెంటనే స్థానిక పశువైద్యాధికారిని సంప్రదించాలని చెప్పారు. గ్రామస్థాయిలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గ్రామంలోనూ టీకాలు వేస్తున్నారని, కైతేపల్లి గ్రామంలో టీకాలు 2 రోజులు పాటు వేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలన్నారు. కైతేపల్లి గ్రామంలో పశువైద్య శిబిరానికి 15 ఆవులు, 65 గేదెలకు, 70 గొర్రెలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బొబ్బర్లంక పశువైద్యాధికారి పి మీనాక్షిదేవి, గోపాలమిత్రలు శివకృష్ణ, వర్ధన్, ఏహెచ్ఏలు రైతులు పాల్గొన్నారు.


పశువైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న డీఈవో, హాజరైన పోలీసులు

తరగతులు ఎగ్గొడితే హెచ్ఎంపై చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల

పాఠశాలకు హాజరైన విద్యార్థులు తరగతులు ఎగ్గొట్టి రోడ్లపై తిరిగితే పాఠశాల ప్రధానోపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు హెచ్చరించారు. శుక్రవారం మునిసిపల్ హైస్కూల్లో విద్యార్థుల చదువు, ఉపాధ్యాయుల పనితీరుపై విద్యాశాఖ, పట్టణ పోలీసులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులు క్రమశిక్షణ పాటించడం లేదని పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులు తరగతులకు హాజరుకాకుండా పట్టణ శివారులో రోడ్లపై తిరుగుతున్నారని అన్నారు. దీనిపై ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఇటీవల మున్సిపల్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు తరగతులు ఎగ్గొట్టి పట్టణ శివారులో గులాం హుస్సేన్ తోట ప్రాంతంలో రోడ్లపై అల్లరి చేస్తుంటే అక్కడి స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. దీనిపై మీ సంజాయిషీ ఏమిటని డీఈవో హెచ్ఎంలను నిలదీశారు. పట్టణ సిఐ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల కదలికలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు. ఇకపై ఇటువంటి పరిస్థితులు ఎదురుకాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సిఐ సూచించారు. సమావేశంలో హెచ్ఎం బి రాజశ్రీ, పట్టణ ఎస్ఐలు మహ్మద్ రఫీ, సింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-రేపల్లె

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ మరియు హ్యాపీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ తెనాలి వారి సంయుక్త ఆధ్వర్యంలో రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా బ్రాంచ్ వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలిపారు. అత్యంత ఉపయోగవంతమైన ఈ మెగా మెడికల్ క్యాంపులో బిపి, షుగర్, ఆయాసం, చెవి, ముక్కు, గొంతు సమస్యలకు, క్యాన్సర్ సమస్యలకు, ఎముకలకు సంబంధించిన సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామని పేర్కొన్నారు. ఈ క్యాంపు నందు రక్త పరీక్షలు, ఎముకల స్కానింగ్, బీపీ, షుగర్ పరీక్షలు, ఇఎన్టి స్క్రీనింగ్ టెస్ట్, మరియు చెవి, ముక్కు, గొంతు పరీక్షలు ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో ప్రముఖ వైద్య నిపుణులయిన డాక్టర్లు ఉప్పలపు నారాయణస్వామి, ఉప్పలపు పావని ప్రియాంక, మహేష్ కిరణ్, అరుణ్ తేజ్ పెనుమాక, వినీల్ తెలికి, బివి గురునాథ శర్మ, ఎం శ్వేత, అత్యుతిని కిషన్ బాబు పాల్గొంటారు. డాక్టర్ వసంతం వీరరాఘవయ్య ఈ మెగా మెడికల్ క్యాంపును పర్యవేక్షిస్తారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి-సంతమాగులూరు

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట నష్ట వివరాలను అధికారులు త్వరితగతిన గ్రామాల వారిగా త్వరితగతిన సేకరించాలని, రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గం వైసిపి కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. శుక్రవారం మండలంలోని పాతమాగులూరు, కొమ్మాలపాడు గ్రామాలలో గురువారం సాయంత్రం కురిసిన అకాల భారీ వర్షానికి, సుడిగాలులకు దెబ్బతిన్న బొప్పాయి, మొక్కజొన్న, అరటి పంట పొలాలను ఆయన వ్యవసాయ అధికారులతో కలసి పరిశీలించారు. మొక్కజొన్న 400 ఎకరాలలో, అరటి 50 ఎకరాలలో, బొప్పాయి 20 ఎకరాలలో, మిర్చి వెయ్యి ఎకరాలలో దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. అన్ని పంటలు కలిపి రెండు కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ, రైతులకు పంట నష్టం వాటిల్లిన వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎనుబర్ల ఎలమంద, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు, వ్యవసాయ అధికారులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.


పంటలను పరిశీలిస్తున్న బాచిన కృష్ణ చైతన్య

అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో ఉన్న 17 అంగన్‌వాడీ కేంద్రాలకు శుక్రవారం కుర్చీలు అందజేశారు. సర్పంచ్ జన్మదినోత్సవాన్ని పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. దీనిని పురస్కరించుకొని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సౌకర్యార్థం వితరణగా కుర్చీలు అందజేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బేబీ స్వర్ణలత, నాయకులు చెన్నయ్య, కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


కుర్చీలు అందజేస్తున్న సర్పంచ్ దారా రవికిరణ్మయి

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ రైల్వే స్టేషన్ పరిధిలోని 2వ నెంబర్ ప్లాట్ ఫారం దగ్గర రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. మృతుడికి సుమారు 60 సంవత్సరాల వయసు ఉంటుందని, ఒంటిపై పసుపు రంగు నిండు చేతుల చొక్కా, తెలుపు రంగు పంచె ధరించి ఉన్నాడని సిఆర్‌పిఎఫ్ ఒంగోలు ఎస్ఐ పి వెంకటేశ్వర్లు తెలిపారు. చుట్టుపక్కల వారిని విచారిస్తున్నామని అన్నారు. మృతుడి వివరాలకు 9490566577 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

గుండెపోటుతో దంత వైద్యుడు మృతి

ప్రజాశక్తి-అద్దంకి

ప్రభుత్వ వైద్య శాలలో విధులు నిర్వహిస్తున్న దంత వైద్యుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఓ లాడ్జిలో చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ వైద్యశాల)లో దంత వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డి స్థానిక రామా టాకీస్ పక్క బజార్లో ఓ లాడ్జిలో గత కొంత కాలంగా నివాసముంటూ విధులు నిర్వహిస్తున్నారు. అయితే సాయంత్రం లాడ్జిలో ఉన్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటుకు గురికావడంతో మంచంపై పడిపోయారు. స్థానికులు వాహనంలో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండల పరిధిలోని గుంటుపల్లిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చేరేందుకు ఈ నెల 27వ తేదీ నుంచి ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని కేజీబీవీ ప్రిన్సిపాల్ సరళకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్లో 40 సీట్లు ఉన్నాయన్నారు. బడి బయట పిల్లలు, బడి మధ్యలో మానేసిన వారు, అనాథలు, తల్లి గాని తండ్రి గాని లేనివారు అంగవైకల్యం కలవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే 9110369460, 7780225478 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.


గుండాల పవన్ కుమార్‌ను పరామర్శిస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు కే శరత్

భోజనాల వద్ద స్వల్ప వివాదం దళిత యువకుడిపై దాడి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

శుభకార్యం నిమిత్తం జరిగిన విందు భోజనాలలో జరిగిన స్వల్ప ఘర్షణ దళిత యువకునిపై దాడికి దారితీసింది. ఈ సంఘటనలో ఆ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. నడింపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగిన ఒక విందు కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీటు విషయంలో జరిగిన స్వల్ప వివాదం జరగడంతో గ్రామానికి చెందిన పలువురు యువకులు గుండాల పవన్ కుమార్ అనే యువకునిపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. బాధితుడు తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కే శరత్, తోడేటి సురేష్ బొనిగల ఆగస్టీన్ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకుడు కే శరత్ మాట్లాడుతూ దళిత యువకునిపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఏ విధమైన దాడి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె విజయకృష్ణన్ ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో సమీక్షించారు. ఉపాధి హామీ పథకం నిధుల అనుసంధానంతో చేపడుతున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాలలో పురోగతి కనిపించాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాకు 401గ్రామ సచివాలయాల భవనాలు మంజూరు కాగా నేటికీ 13 భవనాలు నిర్మాణం మొదలు కాలేదన్నారు. మరో 15 పునాది స్థాయికి దిగువన ఉండగా, మిగిలిన 12 భవన నిర్మాణాలను ఏజెన్సీలకు కేటాయించే ప్రక్రియలో ఉండడంతో అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. 315 రైతు భరోసా కేంద్రాలు మంజూరు కాగా 56 భవనాల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. 343 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలు మంజూరు కాగా 75 పెండింగ్‌లో ఉండడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం ద్వారా అభివృద్ధి పనులు జరగడంతో పాటు నిరుపేదలకు ఉపాధి కల్పించే అంశాలను అధికారులు విస్మరించడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో గుర్తించిన పనులు 497 మంజూరు కాగా,



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, చిత్రంలో జెసి శ్రీనివాసులు

49 పనులు నేటికీ ప్రారంభించకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అద్దంకి, బాపట్ల రూరల్, పర్చూరు మండలాలలో పనుల పురోగతి కనిపించక పోవడంతో అధికారులను నిలదీశారు. ప్రజల అవసరాలను గుర్తించలేకపోతే అధికారులు ఎలా పనిచేస్తారన్నారు. పునరావృతమవుతున్న స్పందన అర్జీలను అధికారులు గడువులోగా పరిష్కరించక పోతే ప్రభుత్వం విధులను ఎలా నిర్వహిస్తారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలలోనే 34 అర్జీలు పునరావృతమయ్యాయన్నారు. ఇటీవల 1,474 అర్జీలు అధికారులు పరిష్కరించినప్పటికీ, 46 అర్జీలను క్రమపద్ధతిలో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించ లేదన్నారు. 399 అర్జీలు స్పందన పోర్టల్, జగనన్నకు చెబుతాం వెబ్ సైట్లో వచ్చాయన్నారు. వీటిని సక్రమంగా పరిష్కరించలేకపోతే మీకిచ్చే వేతనాలు వ్యర్థమవుతున్నా యనే భావించాల్సివస్తుందన్నారు. జగనన్న కాలనీలలోని లబ్ధిదారులు తమ గృహాలను ఎందుకు నిర్మించుకోవడం లేదో అధికారులు సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకొని చిత్తశుద్ధితో సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో వేమూరు నియోజకవర్గంలోని అధికారుల పనితీరు సరిగా లేదని మందలించారు. అధికారులు నిబద్ధతతో పనిచేస్తే గృహ నిర్మాణాలలో పురోగతి కనిపిస్తుందన్నారు. రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి లబ్ధిదారులకు అన్ని విధాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చడమే అధికారుల లక్ష్యమన్నారు. ప్రధానంగా జగనన్న కాలనీలలో తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందకపోతే అధికారులే బాధ్యులవుతారని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 174 వాలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తక్షణమే వాటిని భర్తీ చేసి ఆ ప్రాంతాలలో ప్రభుత్వ సేవలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా గర్భిణులకు పోషకాహారం అందిస్తూ.. వారిలో రక్తహీనత, పోషణ లోపం నివారించే ప్రక్రియను సమర్థంగా చేపట్టాలన్నారు. పలు పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై మండలాలు, గ్రామస్థాయిలో పురోగతిపై కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

చీరాల మున్సిపల్ కమిషనర్‌గా రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-చీరాల:



చీరాల మున్సిపల్ నూతన కమిషనర్‌గా రామచంద్రారెడ్డిని నియమిస్తున్నట్లు ఏపి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కమిషనర్‌గా పనిచేసిన సిహెచ్ నాగమల్లేశ్వరరావు బదిలీ అయిన నేపథ్యంలో అప్పటి నుంచి డిఈ ఎస్వయ్య ఇన్‌ఛార్జి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే గతంలో మున్సిపల్ కమిషనర్‌గా చీరాలలో విధులు నిర్వహించిన రామచంద్రారెడ్డినే తిరిగి చీరాల కమిషనర్‌గా నియమిస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులను అందించారు. ఈ మేరకు కె రామచంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ల్యాబ్ టెక్నీషియన్ సౌజన్య

ల్యాబ్ టెక్నీషియన్ సౌజన్యకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-కారంచేడు: ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా కారంచేడు మండలం దగ్గుబాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ల్యాబ్ టెక్నీషియన్ సౌజన్యకు జిల్లా వైద్య శాఖ అధికారులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ సివి రమాదేవి చేతుల మీదుగా శుక్రవారం నాడు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో పర్చూరు ట్రీట్మెంట్ యూనిట్ కింద ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ ప్రశంసాపత్రం సౌజన్యకు అందజేశారు. దగ్గుబాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టెక్నీషియన్‌గా సౌజన్య అందించిన సేవలకుగాను ఈ ప్రశంసా పత్రాన్ని ల్యాబ్ టెక్నీషియన్‌గా రావడం స్థానిక వైద్యులు సిబ్బంది ఆమెను అభినందించారు.

కేంద్రీయ విద్యాలయలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-చీరాల: సూర్యలంక కేంద్రీయ విద్యాలయలో ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశానికి మార్చి 27 నుంచి ఏప్రిల్ 17వ తేదీ లోపు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చుని విద్యాలయ ప్రిన్సిపల్ బి నాగేశ్వరరావు తెలిపారు. మార్చి 31వ తేదీ నాటికి ఆరు సంవత్సరాలు నిండినవాళ్లు ఒకటో తరగతి ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ఇతర వివరాల కోసం కేంద్రీయ విద్యాలయ వెబ్‌సైట్ https://kvsonlineadmission.kvs.gov.in చూడవచ్చని తెలిపారు. బాపట్ల, చీరాల ప్రాంతంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

రేపు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-మేదరమెట్ల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం సాయంత్రం మూడు గంటలకు జరుగుతుందని విగ్రహ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్, ఆక్టోపస్ ఎస్పీ బల్లి రవిచంద్ర, వైసీపీ అద్దంకి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య, వైవి భద్రారెడ్డి పాల్గొనను న్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధకులు, అంబేద్కర్ అభిమానులు, చుట్టుపక్కల గ్రామప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

సజ్జాను అభినందించిన నారా లోకేష్

ప్రజాశక్తి-చీరాల

పేదలకు అన్నదానం చేయాలనే ఉద్దేశంతో మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో ఐదు రోజులపాటు చీరాల ప్రాంతానికి చెందిన బాలానంద చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, టిడిపి నాయకులు సజ్జా వెంకటేశ్వర్లు సహకారం అందించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సజ్జాకు ధన్యవాదాలు తెలిపారు. గత 288 రోజులుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తూ ఎందరో పేదలి ఆకలి తీర్చిన ఘనత తెలుగుదేశం పార్టీది అని సజ్జా వెంకటేశ్వర్లు అన్నారు. ట్రస్టు తరపున చీరాల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని, అందులో భాగంగా అన్న క్యాంటీన్ నిర్వహణలో తాను భాగస్వామ్యం అయినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

వైద్య శిబిరంలో 120 మందికి పరీక్షలు

ప్రజాశక్తి-పంగులూరు

సురక్ష హాస్పిటల్స్ సిబ్బంది పంగులూరులోని పెద్ద బడి దగ్గర శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 120 మంది రోగులు హాజరై పరీక్ష చేయించుకున్నారు. ఈ రోగులను సురక్ష హాస్పిటల్



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సాంబయ్య

వైద్యులు డాక్టర్ అన్నవరపు సాంబయ్య పరీక్షించి, వైద్య పరీక్షలు నిర్వహించి, వారందరికీ ఒక వారం రోజులకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. వచ్చిన ప్రతి పేషెంట్‌కు షుగరు, బీపీ పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులకు, గ్యాస్ ట్రబుల్, బిపి, తలనొప్పి, ఎముకలు, కీళ్ల వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ ఫార్మసిస్ట్ వి శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ కే అరుణ, పిఆర్ఓ కొండారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి-చీరాల

స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో హెచ్‌సిజిఎంఎన్ఆర్ ఒంగోలు క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 4వ శుక్రవారం రోజున ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మగవారికి పొగాకు, ఖైనీల నుంచి సంక్రమించే క్యాన్సర్లను ముందుగానే గుర్తించి వాటిని ఎదుర్కోవడం ఎలా అనే విషయంపై అవగాహన కల్పిస్తున్నట్లు



ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తెలిపారు. తల, మెడ, రక్త, ఊపిరితిత్తుల క్యాన్సర్లపై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. క్యాన్సర్‌ను జయించి జీవితంలో బాగుండాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శరత్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్రంలో నూతన పాలనా విధానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలులోకి తీసుకొచ్చారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. శుక్రవారం రేపల్లె మండలంలోని పేటేరు గ్రామంలో 3 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, జిల్లా పరిషత్ ఛైర్మన్ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా పాలన అందించడానికి ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్రంలో పేద ప్రజలకు అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. రేపల్లె మండలం లోని పేటేరు గ్రామంలో గత నాలుగు సంవత్సరాల్లో రూ.4.28 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. పేటేరు గ్రామంలో వివిధ రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ.28 కోట్లను ప్రభుత్వం ప్రజలకు అందించిందని పేర్కొన్నారు. గ్రామంలో చేసిన అభివృద్ధిని గుర్తించుకుని రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని అండగా ఉండాలని ఆయన చెప్పారు.



మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణ


గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ క్రిస్టినా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల భద్రత కోసం 5,388 మంది కాపలాదారుల పోస్టులు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకుండా పాస్ చేయడం వల్ల గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2లక్షల మంది 10వ తరగతి విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. ఫెయిల్ అయిన 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అనే పుస్తకాలను రూ.70 లక్షలతో తయారు చేసి పంపిణీ చేశామన్నారు. జిల్లాలో 10వ తరగతి విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం అందించామన్నారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విలువలు నేర్పాలని పేర్కొన్నారు. బాలికలకు18 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేయవద్దన్నారు. పిల్లలు మానసికంగా శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పేటేరు గ్రామంలో 75 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మరియు 21 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 31.59 లక్షల రూపాయలతో నిర్మించిన క్లస్టర్ భవనాన్ని, నాడు నేడు కింద 60 లక్షల రూపాయలతో చేపట్టిన పనులకు, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కింద రూ.40 లక్షల రూపాయలతో నిర్మించిన 6 సిమెంట్ రోడ్లను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, జిల్లా పరిషత్ ఛైర్మన్ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుడా ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, రేపల్లె ఎంపీపీ సుధా చంద్రహాసన్‌రావు, నిజాపట్నం ఎంపీపీ హరినాథ్, గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి వైసిపి పేకేరు ఇన్‌ఛార్జి కనపర్తి రవికిరణ్ మండల ఉపాధ్యక్షురాలు రావు నెహ్రూ లక్ష్మి కుమారిరావు, ప్రభాకర్‌రావు, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో యల్లయ్యది చెరగని ముద్ర

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే వేమాయల్లయ్యది చీమకుర్తి మండలాభివృద్ధి చెరగని ముద్ర అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లివెంకాయమ్మ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వేమా యల్లయ్య 27వ వర్ధంతి స్థానిక వేమా యల్లయ్య మెమోరియల్ భవనం ప్రాంగణంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వేమా యల్లయ్య ఎమ్మెల్యేగా చీమకుర్తిలో తహశీల్దారు కార్యాలయ కాంప్లెక్స్,ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రాథమిక వైద్యశాల, పశుక్షేత్రం ఏర్పాటు, మహిళా మండలి భవనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీనగర్,నెహ్రూనగర్, వీవర్స్ కాలనీ ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వేమా యల్లయ్య కుటుంబంతో బూచేపల్లి సుబ్బారెడ్డి కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. తండ్రి వేమా యల్లయ్య బాటలో కుమారుడు జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు కూడా ప్రజాసేవలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత వేమాయల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పిన్నిక మధుసూధనరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, వైస్ చైర్మన్ మాణిక్యం, వైస్ ఎంపిపి జె. శ్రీనివాసరావు, మన్నం శ్రీధర్, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



వేమా యల్లయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి

గ్రామ పంచాయతీని కాపాడండి

కలెక్టర్‌కు వార్డు సభ్యుల వినతి

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీని కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను వార్డు సభ్యులు శుక్రవారం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ పంచాయతీలో బిల్లులు రికార్డులు లేకుండా నిధులు డ్రా చేసినట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పంచాయతీలో నిధులు దుర్వినియోగం అవుతున్నటు తెలిపారు. పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఒంగోలు స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు డిఎల్‌పిఒ పద్మ విచారణ జరిపి నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని తెలిపారు. చర్యలు తీసుకోకపోవడం వెనుక ఏం జరిగిందో తేల్చాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు వార్డు సభ్యులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ప్రజాశక్తిలో వచ్చిన విచారణ సరే... చర్యలు ఏవి..? కథనం గురించి ఈ సందర్భంగా వార్డు సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన వారిలో వార్డు సభ్యులు ఒలేటి రవి శంకర్‌రెడ్డి , మేకల నరేష్, దావులూరి ఆదాం , పాదర్తి కోటేశ్వరరావు పడిదపు రవికుమార్ ఉన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వార్డు సభ్యులు



మాట్లాడుతున్న ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి

పిల్లల సమగ్రాభివృద్ధికి కృషి : పీడీ

సంతనూతలపాడు రూరల్ : పిల్లల సమగ్ర అభివద్ధికి అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా మహిళాభివద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. ధనలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని ఎండ్లూరు డొంక వద్దనున్న మహిళా ప్రాంగణంలో హబ్ అంగన్ వాడీలు, సెక్టార్ సూపర్ వైజర్లకు రెండుల రోజుల పాటు నిర్వహించే శిక్షణను శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ప్రాజెక్టు పరిధిలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి వాటిని హబ్ అంగన్ వాడీ కేంద్రాలుగా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో మహిళా ప్రాంగణం మేనేజర్ సుధ, రిసోర్స్ పర్సన్స్ మాధవిలత, వెంకట్రావు, వెంకటేష్, వెంకటలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు.

గ్రంధి వెంకటేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి -శింగరాయకొండ

జివిఆర్ సంస్థల అధినేత దివంగత గ్రంధి వెంకటేశ్వంరావు 83వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జివిఆర్ ఫ్యాక్టరీలో గ్రంధి చెల్లరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఆర్ ఫ్యాక్టరీ సిబ్బంది, కార్మికులు సుమారు 150 మంది రక్త దానం చేశారు. స్వర్గీయ గ్రంధి వెంకటేశ్వరరావు గతంలో మున్సిపల్ చైర్మన్‌గా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సేవలు అందించారు. పేద బడుగు బలహీవర్గాలకు వారి కోసం, ముఖ్యంగా తీర ప్రాంత ప్రజల ఆకలి తీర్చడం కోసం జివిఆర్ గ్రూపు సంస్థలను స్థాపించి అనేక మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ పి..దుర్గా ప్రసాద్, శింగరాయకొండ ప్రభుత్వ వైద్య శాల వైద్యుడు డాక్టర్ చైతన్య కష్ణ, జివిఆర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు , ప్రొడక్షన్ మేనేజర్ శంకర్ ,చెల్ల దొరై, దొ రై, దేవినేని బాలాజీ , సుబ్రమణ్యం, హెచ్‌ఆర్ మేనేజర్ బాబూరావు, ఫ్యాక్టరీ వైద్యుడు డాక్టర్ బి.బ్రహ్మయ్య ,పి. చిరంజీవి, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, కుర్రా సుబ్బారావు, ఒలేటి రవి శంకర్ రెడ్డి, ఫ్యాక్టరీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న జివిఆర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు



వెంకటేశ్వరావు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగులు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని వేములపాడు నిర్వహిస్తున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఏడు వారాలు పాటు బిల్లులు పెండింగ్ బిల్లులు ఉన్నాయని తెలిపారు. ఆ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారం చివరలో కూలి డబ్బులు చేయాల్సి ఉండగా ఏడు వారాలు పెండింగ్‌లో ఉండటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నెలల తరబడి బిల్లులు చెల్లించకపోతే కూలీలు ఏం తిని బతకాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాది కూలీలు, మేట్లు పాల్గొన్నారు.



గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-దర్శి

దర్శి మాజీ వైస్ ఎంపిపి మారం శ్రీనివాసరెడ్డి నూతన గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణ స్వామివ్రతం వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పాల్గొని శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, మోహన్‌రెడ్డి, చెన్నారెడ్డి, విసి రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ మహేష్ పాల్గొన్నారు.



పరీక్ష సామగ్రి అందజేస్తున్న దాత

పరీక్ష సామగ్రి అందజేత

మద్దిపాడు : స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి చదువు తున్న విద్యార్థులకు దోస్తీ ఫౌండేషన్ చైర్మన్, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి శుక్రవారం అందజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ఎంఇఒ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ స్థాపించి ప్రభుత్వ స్కూల్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే చెడు అలవాటులకు, చెడు స్నేహాలకు, టీవీలకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. కోటిరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. వెంకటేశ్వర్ రెడ్డి, దోస్తీ ఫౌండేషన్ సభ్యులు షేక్ మున్న, షేక్ అల్లా భక్షు, జడా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న డాక్టర్ మానస

డాక్టర్ మానసకు ఉత్తమ అవార్డు

మద్దిపాడు : క్షయ నివారణపై అవగాహన కల్పించడం, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి మద్దిపాడు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ డి. మానస ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికయ్యారు. అందులో భాంగా ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర నేషనల్ హెల్త్ మిషన్ కన్సల్‌డెంట్ డాక్టర్ నీరద, జిల్లా అధికారి డాక్టర్ సురేష్ కుమార్ చేతుల మీదుగా డాక్టర్ మానస ఉత్తమ అవార్డు. ప్రశంసా పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్, భవ్య ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరావు, సిహెచ్‌ఒ లలితమ్మ, చంద్రమౌళి, పిహెచ్‌ఎన్ రజిత కుమారి, వెంకరెడ్డి, నాగేశ్వరావు, బాలకోటయ్య, పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి : సర్పంచి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని పచ్చలకూరపాడు పంచాయతీలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయనున్నట్లు సర్పంచి మెట్టు రమణమ్మ తెలిపారు. బచ్చలకూరపాడు పంచాయతీలో నూరు నీటి కుళాయిల ఏర్పాటు పూర్తయిన సందర్భంగా జలజీవన్‌మిషన్ ఆధ్వర్యంలో వియోజత్సవ సభ శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచి రమణమ్మ మాట్లాడుతూ డివిజన్‌లో మొట్టమొదటగా బచ్చలకూరపాడు పంచాయతీలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి. ఎల్‌ఇసి కోఆర్డినేటర్ రవి, సోషల్ మొబలైజర్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీహరి, ఐఎస్‌ఎ స్పెషల్ ఆఫీసర్ సాయిసుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి ఎం.నరసింహం, ఉపసర్పంచి మోర సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు ఎం.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-కంభం రూరల్

మండల పరిధిలోని కందులాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచి బి. రజిని శుక్రవారం పరిశీలించారు. . ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేశారు. రోజువారి మెనూలో భాగంగా విద్యార్థులకు అన్నం. ఆకుకూర పప్పు, చిక్కీ మరియు గుడ్డు అందజేశారు. అనంతరం సర్పంచి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీనివాసరావు, సిఆర్‌పి రవీంద్ర నాయక్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

113 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రపురం గ్రామాలకు చెందిన రైతులు 1025 పొగాకు బేళ్లను శుక్రవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 912 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల 113 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.190, సరాసరి ధర రూ.198.85 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ చిరుధాన్యాల వార్షికోత్సవ వేడుకలను వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పాలపర్తి ఝాన్సీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీధర్ నాయుడు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు, వరిగలు, సామెలు, ఐంటు కొర్రలు, అరికెలతో వివిధ రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ నంద్యాల శ్రీనివాసచార్యులు, డాక్టర్ డి.తిరుపతయ్య, అధ్యాపకులు పి.ప్రదీప్, పి.రామ కోటయ్య, శ్రీనివాస్, డాక్టర్ ఆర్.నాయక్, వెంకటేశ్వరరెడ్డి, వలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

ప్రజాశక్తి- సంతనూతలపాడురూరల్

బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములని పార స్వచ్ఛంద సంస్థ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ట్రైనింగ్ ఆఫీసర్ మంచికంటి ఆనంద్ తెలిపారు. మండల పరిధిలోని మైనంపాడు వద్ద నున్న జిల్లా ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో బాలల కోసం పనిచేసే మీరు బాలల హక్కుల పట్ల అవగాహన కలిగించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మానవ హక్కులు, బాలల హక్కులు, చట్టాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార స్వచ్ఛంధ సంస్థ ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసమూర్తి, కళాశాల సిబ్బంది సుబ్బారావు, శ్రీనివాసరావు, గోపి, బాలాజీ తులసిప్రభ, రవీంద్రప్రసాద్, నర్మదాదేవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి రహిత సమాజం కోసం కృషి

డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ కె.రాహుల్



మార్కాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజాశక్తి-మార్కాపురం

క్షయవ్యాధి రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ కె.రాహుల్ కోరారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. టిబి మార్కాపురం యూనిట్ పర్యవేక్షకుడు డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ రాహుల్ మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గిపోవడం, చాతిలో నొప్పి మొదలగు లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించాలన్నారు. డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా 6 నుంచి 9 నెలలు మందులు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్ వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్.రాజశేఖర్, డాక్టర్ జె.దీపిక, మంజుషా, హెచ్‌ఇఒలు శ్రీకాంత్, ఆర్.నాగేందర్ రెడ్డి, టిబి యూనిట్ సిబ్బంది కేశవ, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.**గిద్దలూరు :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ క్షయ అంటు వ్యాధి అని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, సాయంత్రం సమయంలో చలివేయడం క్షయవ్యాధి లక్షణాలని తెలిపారు. పై లక్షణాలు ఉన్న వారు వెంటనే వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ షేక్ సుమయ ,సిహెచ్‌ఒ ముంతాజ్ , వైఎస్‌ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ మధు , డాక్టర్ భార్గవరెడ్డి, టిబి సూపర్ వైజర్ రవీంద్ర రెడ్డి, రమేష్, రంగయ్య మల్లికార్జున రెడ్డి , ఎఎన్‌ఎంలు , ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చైతన్య కష్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య కష్ణ మాట్లాడుతూ రెండు వారాల నుంచి జ్వరం రెండు వారాల నుంచి దగ్గు కళ్ళలో రక్తం పడుతుంటే క్షయ వ్యాధి లక్షణాలుగా గుర్తించి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. మందుల ద్వారా క్షయ వ్యాధిని నయం చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ సోమేశ్వరరావు, ఆరోగ్య పరిరక్షకులు సయ్యద్ మసూద్ అలీ, రాఘవేంద్రరావు,టీబీ సూపర్‌వైజర్ నిస్సార్ , ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.**పెద్దదోర్నాల:** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం టిబి యూనిట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రసూల్ మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, బరువు తగ్గటం, దగ్గినప్పుడు రక్తం పడటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. ర్యాలీలో ప్రభుత్వ వైద్యశాల టిబి యూనిట్ అధికారి వెంకటరమణ, యూడిసి రాజశేఖర్, సిబ్బంది చిరంజీవి, ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు మణికుమార్, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు చింతల, కొర్రపోలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.**జరుగుమల్లి :** క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, కళ్ళెలో రక్తపు సారలు, బరువు తగ్గడం, ఆకలి మందగించుట, రాత్రిపూట జ్వరం రావడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ ర్యాలీలో ఆరోగ్య విస్తరణాధికారి పి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది రజియాబి, కె.చంద్రశేఖర్, వై.సురేష్, విజయప్రసాద్, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **పొదిలి :** క్షయ వ్యాధి పట్ల అప్రమత్తగా ఉండాలని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుష్మ తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్దబస్టాండ్ సెంటర్‌లో మానహారం నిర్వహించారు. క్షయవ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ వైద్యశాల వైద్యులు డాక్టర్ ఆనంద్ బాబు, డాక్టర్ రఫీ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ అఖిల్ రెడ్డి, డాక్టర్ హరీష్, డాక్టర్ శివ ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ బసంతి, ఎంపిహెచ్‌ఇఒ శ్రీనివాసరావు, ఎంపిహెచ్‌ఎస్ శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్‌టిఎస్ నాగరాజకుమారి, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **కొండపి :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సం సందర్భంగా పెట్లూరు పిహెచ్‌సిలో వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్లూరు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడారు. క్షయ వ్యాధి లక్షణాల గురించి సిబ్బంది ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం క్షయ వ్యాధి గురించి ప్రజలకు వివరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎస్.కృష్ణమరాజు, సిహెచ్‌ఒ నరసింహం, ఎంపిహెచ్‌ఎస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **మద్దిపాడు :** ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి. మానస, డాక్టర్ ఆనంద్ మోహన్ రావు మాట్లాడుతూ 2025 నాటికి క్షయవ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



జరుగుమల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



శింగరాయకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



పెద్ద దోర్నాలలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

10వ తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి 100 శాతం ఫలితాలు సాధించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రామాంజనేయులు తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తువ్వపాడు ప్రధానోపాధ్యాయుడు, యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్‌హై మాట్లాడుతూ విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఎంచుకొని ఆదిశగా పట్టుదలతో చదివితే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. జెవివి పొదిలి డివిజన్ నాయకులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ సమయం ఎంతో విలువైందని, వృథా చేయవద్దని సూచించారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కడెం ఆంజనేయులు, వైస్‌చైర్మన్ కోటేశ్వరి, చినరికట్ల, మర్రిపాలెం, పుట్లూరివారిపల్లె, కొనకనమిట్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసులురెడ్డి, గాయం కాశిరెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కృపారావు, గోనే శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. వెలిగండ్ల, ఇమ్మడిచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామన మహాలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, సర్పంచి తాతపూడి సురేష్‌బాబు, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, తాతపూడి నాని, మేడం ఆదిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు చింతం విజయ భాస్కర్‌రెడ్డి, ఎంఎంసి చైర్మన్ ఆకుల రవికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొనకనమిట్లలో మాట్లాడుతున్న హెచ్‌ఎం రామాంజనేయులు



వెలిగండ్లలో మాట్లాడుతున్న జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి

ఆరోగ్య ఉప కేంద్రంలో విస్తృత వైద్యసేవలు

ప్రజాశక్తి-పంగులూరు

ఆరోగ్య ఉపకేంద్రం ద్వారా ప్రజలకు విస్తారమైన వైద్య సేవలు అందిస్తున్నామని, 14 రకాల వైద్య పరీక్షలు చేస్తూ, ప్రజలకు 67 రకాల మందులను పంపిణీ చేస్తున్నామని, మండలంలోని బయట మంజులూరు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం సురేఖ అన్నారు. బయట మంజులూరు ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం 'ప్రజాశక్తి' సందర్శించింది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు, అక్కడ చేస్తున్న వైద్య పరీక్షలు, వైద్య సేవలు, రోగులకు ఇస్తున్న మందులు, జరుగుతున్న కార్యక్రమాలను గురించి 'ప్రజాశక్తి' ఆరా తీసింది. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేఖ మాట్లాడుతూ, బీపీ, షుగరు, హిమోగ్లోబిన్ (హెచ్‌బి) పరీక్షతోపాటు, 14 రకాల పరీక్షలను రోగులకు చేస్తున్నామని, బీపీ, షుగర్ మొదలైన చిన్న చిన్న వాటితో కలుపుకొని మొత్తం రోగులకు, 67 రకాల మందులను ఇస్తున్నామని చెప్పారు. ప్రతిరోజు ఓపి 20 వరకు వస్తుందని, రోజు రోజుకూ ఓపీ సంఖ్య కొంతమేర పెరుగుతోందని చెప్పారు. ఈ-సంజీవని ద్వారా, టెలి కాన్ఫరెన్స్‌లో డాక్టర్ ద్వారా ఫోన్ చేసి, పేషంట్లతో మాట్లాడిస్తున్నామని, పేషెంట్లకు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తున్నామని అన్నారు. బయటమంజులూరు ఉపకేంద్రం పరిధిలో బయటమంజులూరుతో పాటు, భగవాన్‌రాజుపాలెం గ్రామం కూడా ఉందని, ఈ రెండు గ్రామాలు కలిపి గర్భిణులు 29 మంది, బాలింతలు ఐదుగురు, పిల్లలు (0-5) 192 మంది ప్రస్తుతం ఉన్నారని సురేఖ తెలిపారు. ప్రతి బుధవారం బయటమంజులూరు, శనివారం భగవాన్ రాజుపాలెం గ్రామాల్లోని పిల్లలకు వ్యాక్సిన్లు వేస్తుంటామని చెప్పారు. 104 ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా మొదటి మంగళవారం బయట మంజులూరు, మూడో బుధవారం భగవాన్ రాజుపాలెం గ్రామాల్లో రోగులకు డాక్టర్ పరీక్షలు చేసి మందులు ఇస్తుంటారని తెలిపారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా ఐరన్ టాబ్లెట్లను ప్రతి గురువారం స్కూల్లోని పిల్లలకు, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు సోమ, గురువారాల్లో డ్రాప్స్ వేస్తామని తెలిపారు. ప్రతిరోజూ గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగుతుందని, గ్రామంలో జ్వరం ఉన్నవాళ్లను గుర్తించి చికిత్స చేస్తున్నట్లు తెలిపారు. టీబీ ఉన్న వారిని కూడా గుర్తించి వారికి మందులు ఇవ్వడంతో పాటు, మందులను మింగించే పనిలో కూడా ఆశ కార్యకర్తలు సహకరిస్తున్నారని చెప్పారు. ఇంకా అనేక రకాల సేవలు ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తామంతా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) వి మాణిక్యం, ఆశాలు నల్లమద్ది సరిత, పుచ్చకాయల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



బైటమంజులూరు ఆరోగ్య ఉప కేంద్రంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు



పాఠశాలల అబ్జర్వర్స్ సమావేశంలో పాల్గొన్న టీచ్ టూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తోట వీరయ్య

విద్యాబోధన మెరుగయ్యేందుకు కృషి

టీచ్ టూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వీరయ్య

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పాఠశాలలలో బోధనా వసతులు, మౌలిక సదుపాయాలు పరిశీలించి సమాచారాన్ని పంపించాలని టీచ్ టూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తోట వీరయ్య సూచించారు. చెరుకుపల్లి భట్టిప్రోలు మండలాల స్థాయి అబ్జర్వర్ల రివ్యూ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో టీచ్ టూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తోట వీరయ్య పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. నెలాఖరు లోగా ఉపాధ్యాయులకు కేటాయించిన పాఠశాలల సమాచారాన్ని యాప్ ద్వారా అప్డేట్ చేయాలని సూచించారు. వీటి ద్వారా పాఠశాలలకు కావలసిన సమాచారాన్ని సేకరించడం ద్వారా పాఠశాలలో విద్యాబోధన, మౌలిక వసతులు మెరుగయ్యేందుకు తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిబ్బందిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

స్వచ్ఛత సేవ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-భట్టిప్రోలు: మండలంలోని కొనేటిపురం, ఆళ్ళముడి గ్రామ పంచాయతీలకు జగనన్న స్వచ్ఛత సేవ అవార్డులు దక్కటంతో అందుకు కృషి చేసిన సిబ్బందిని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి చేతుల మీదుగా సన్మానించారు. ఆళ్ళముడి గ్రామ సర్పంచ్ పెద్దిశెట్టి రాంబాబు, కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఈఓపిఆర్‌డి సిహెచ్ శేఖర్ బాబు, కొనేటిపురం గ్రామ కార్యదర్శి వెంకటేష్ బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వాలంటీర్లను సన్మానించారు. మండలంలో మిగిలిన 13 గ్రామ పంచాయతీలు కూడా జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగస్వాములై స్వచ్ఛత పాటించాలని ఎంపిపి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నన్నెపాముల చంటి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగుల పోరాటానికి సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గత 14 రోజులుగా చేస్తున్న దశల వారి పోరాటానికి సీఐటీయూ చీరాల పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సీఐటీయూ చీరాల పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నలతోటి బాబురావు, ఎం వసంతరావు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెండింగ్ డిఎ, పిఆర్‌సి, ఇతర పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేసి సిపిఎస్ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి రాష్ట్ర ఉద్యోగులు అందరికీ ఒపిఎస్ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగులకు కేటాయించిన బడ్జెట్‌లోని మొత్తాలను ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల జెఎసితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యోగులతో కలిసి పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

చెత్తను వేరు చేయడం ద్వారా ఆదాయం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఘన వ్యర్థాల నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పంచాయతీలకు ఆదాయ వనరులుగా మారుతాయని బాపట్ల జడ్పీ సీఈఓ జె రామ్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం చెరుకుపల్లిలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఘన వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి కంపోస్టులను తయారు చేయడం ద్వారా ఆదాయ వనరులు పెంపొందించడంతోపాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలను అందజేశారు. అనంతరం చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులను వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి శ్రీనివాసరావు, ఈవోపీఆర్ అండ్ ఆర్‌డి మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శైలజ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న చైతన్య, గరటయ్య

వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో పోలేరమ్మ, నాంచారమ్మ, గంగానమ్మ, పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆగమ పండితులు, పంచ శతాధిక ప్రతిష్ట చార్యులు, గూడూరు మోహన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమాలు ఆగమ అనుసారంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే నిత్య విధులు, పీఠన్యాసం, రత్నన్యాసం కార్యక్రమాలు నిర్వహించి, ఉదయం 9 గంటల 54 నిమిషాలకు యంత్ర స్థాపన, బింబ స్థాపన, మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య, సీనియర్ నాయకులు బాచిన చెంచుగరటయ్య పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చైతన్యకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పదివేల మందికి అన్నదానం చేశారు. వీరి వెంట సంతమాగులూరు ఎఎంసి వైస్ చైర్మన్ చింతల పేరయ్య, కొమ్మినేనివారిపాలెం సొసైటీ అధ్యక్షులు దరిశి రామకృష్ణయ్య, దూళిపాళ్ల బుల్లిరామయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి తదితరులు ఉన్నారు.

క్షయ వ్యాధి నివారణకు ఉచిత వైద్యం

ప్రజాశక్తి-బాపట్ల

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం అత్యంత ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందజేస్తోందని, క్రమం తప్పకుండా వైద్యం చేయించుకుని క్షయ వ్యాధిని నివారించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయవ్యాధి నివారణా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి టి వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై నినాదాలతో పట్టణంలో ఎన్జీవో హెూం వరకు ర్యాలీ కొన సాగింది. ఈ సందర్భంగా ఎన్జీవో హెూంలో జరిగిన వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా క్షయ, కుష్టు నివారణ అధికారి డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు సాదిక్, ఉమాలక్ష్మి, మౌనిక, లక్ష్మి, భార్గవి, కృష్ణ, సుశీల నర్సింగ్ విద్యార్థులతోపాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కారంచేడు: మార్చి 24 ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు కారంచేడు మండలం స్వర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ హాష్మ ప్రియ మాట్లాడుతూ క్షయ అనేది అంటువ్యాధి అని రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకొని సరియైన సమయంలో మందులు వాడడం ద్వారా టీబీ వ్యాధి పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. ప్రజలు అందరూ క్షయ వ్యాధి లక్షణాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ భయ్యా శంకర్ స్టాఫ్ నర్స్ మల్లేశ్వరి, ఎంఎల్‌హెచ్ పి అశ్వని, ఫార్మసిస్ట్ జోత్స్న, ఏఎన్ఎంలు నాగలక్ష్మి సౌజన్య, ఆశ వర్కర్లు పద్మ, ఎఫ్ఎన్ఓ శోభ పాల్గొన్నారు.

భట్టిప్రోలు: క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి దాని నివారణకు చర్యలు చేపట్టాలని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిహెచ్ రామలక్ష్మి సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భట్టిప్రోలులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరిలు ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి రైల్వే గేటు వరకు కొనసాగింది. క్షయ వ్యాధిని నివారించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని నినదించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీలు, ఆశలు, వైద్య సిబ్బంది ఉన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. వైద్యులు పద్మజ, సూపర్‌వైజర్ మాతయ్య, అంగన్‌వాడీ, ఆశలు పాల్గొన్నారు.



బాపట్ల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

టిబి ముక్త భారత్‌లో 6 నెలల పెన్షన్

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో క్షయ రోగులకు ఆరు నెలల పాటు రూ.500 పెన్షన్ ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం క్షయ అవగాహన ర్యాలీని స్థానిక ప్రకాశం భవనం వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అవగాహన ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు సాగింది. అనంతరం జిజిహెచ్ గ్యాలరీ హాలులో సమావేశం జరిగింది. కార్యక్రమానికి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ బ్యాక్టీరియా గాలి ద్వారా సోకుతుందని, రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధిని నిర్మూలించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వ్యాధి వచ్చిన వారు రెండు వారాలకు మించి దగ్గు, జ్వరంతో బాధపడతారని, ఇటువంటి వారు దగ్గరలోని క్షయ నివారణ కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవటం మంచిదన్నారు. ఆర్‌టిపిసిఆర్, సిబి నాట్ యంత్రాల ద్వారా వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించవచ్చున్నారు. క్షయ వ్యాధి అవగాహనకు ఈ నెల 24 నుండి ఏప్రిల్ 13 వరకు అవగాహన కార్యక్రమాలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామాలలో నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. టిబి ముక్త్ భారత్ ద్వారా



టిబి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రతి టీబీ రోగికి పోషకాహారాన్ని అందించటానికి దాతల సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయను పూర్తిగా నిర్మూలించవచ్చున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న డబ్ల్యుహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ టి.నీరద మాట్లాడుతూ క్షయను త్వరగా గుర్తిస్తే నివారించడం సులభమవుతుందన్నారు. జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్ సాంబశివరావు టీబీని నిర్మూలించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సేవా పతకాలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి లత, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజిత్ బాషా, ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ మణి బాబు, డాక్టర్ పద్మజ, డాక్టర్ జ్ఞాన శ్రీ, టిబి జిల్లా కోఆర్డినేటర్ ఎస్. రత్నకుమారి, డిపిఎం రంగారావు, డాక్టర్ జోసఫ్ శామ్యూల్, టిబి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరగాలి

- మాతా మరణాల నివారణకు చర్యలు
- అధికారులకు డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గర్భిణీల కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయంలో శుక్రవారం మాతమరణాల సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాగులుప్పలపాడు చెందిన ఆదిలక్ష్మి మాత మరణంపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ గర్భిణీలు కాన్పు ముందు హైరిస్క్ గర్భిణీ కనీసం రెండు చెకప్‌లు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

హైరిస్క్ గర్భిణీలు రిజిస్టేషన్ చేసినప్పటి నుండి ఫాలోఅప్ చేయాలని, 12 వారాలకు ముందే రిజిస్ట్రేషన్ చేయాలని తెలియజేశారు. సమావేశంలో గైనకాలజిస్ట్ విభాగాధిపతి శ్రీదేవి, డిసిహెచ్ఎస్, అనస్తీషియా వైద్యులు, ఫిజీషియన్, బ్లడ్ బ్యాంక్ డాక్టర్, డిపిహెచ్ఎన్ఒ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో ఇతర కులాలు చేరిస్తే సహించం..

గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామశ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్టీ జాబితాలోకి బోయ, వాల్మీకి, బెంతు ఒరియా, ఇతర కులాలను చేరిస్తే సహించమని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదార్శి శ్రీరామ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలో ఎస్‌టి జాబితాలోకి ఇతర కులాలను (వాల్మీకి ,బోయ ,బెంటుఒరియ) చేర్చాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం చూస్తుంటే, గిరిజన అభివద్ధిపై ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఇటువంటి ప్రలోభాలను పెట్టడం, అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల అభివద్ధిని ఏమాత్రం పట్టించుకోవట్లేదన్నారు. ఎన్నో సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు తెలిపినా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఈ ప్రభుత్వం ముందుకెళితే 2024 ఎన్నికల ముందు ఎస్‌టిలు తమ సత్తా ఏమిటో ప్రభుత్వానికి తెలియజేస్తారన్నారు. ఇప్పటికైనా తీర్మానం చేసిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఏప్రిల్‌లో సిఎం క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ

ప్రజాశక్తి-మార్కాపురం

'ఎన్‌ఎంఎంఎస్ ' పరీక్షా ఫలితాల్లో మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించారు. జిల్లాలో మొదటి ర్యాంకర్‌గా ఆ పాఠశాల విద్యార్థి తువ్వపాటి వీరవెంకట నాగరాఖేష్ 151 మార్కులతో నిలిచారు. ఇదే పాఠశాల నుంచి 12 మంది విద్యార్థులు ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకుతో పాటు 9, 21,చ 24, 36, 63వ ర్యాంకులను సాధించారు. అత్యుత్తమ ర్యాంకులతో ఉత్తీర్ణులైన వారిలో తువ్వపాటి వీరవెంకటనాగరాఖేష్‌తో పాటు బివి సాయి చరణ్, పి.తరుణ్, ఎన్‌కె పవన్‌కుమార్, షేక్ అబ్దుల్ ఖయామ్, సిహెచ్ హహర్షసాయి, డి.కార్తీక్, కె.రాఘవగౌడ్, టివి నాగలోకేష్, షేక్ అట్టీఫ్, షేక్ మహ్మద్ ఆప్తాబ్, సిహెచ్.వరప్రసాద్‌లు ఉన్నారు.

ఆస్తి పన్నుపై

వడ్డీ మాఫీని వినియోగించుకోవాలి

- మేయర్ గంగాడ సుజాత
- సకాలంలో పన్నులు చెల్లించాలని నగరంలో ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నెలాఖరులోపు పూర్తిస్థాయి పన్నులు చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ మాఫీ ఇస్తోందని, ఈ అవకాశాన్ని నగర ప్రజలంతా వినియోగించుకోవాలని నగర మేయర్ గంగాడ సుజాత కోరారు. ఆస్తిపన్నులు సకాలంలో చెల్లించాలని, ఆస్తి పన్నులపై వడ్డీ మాఫీ రాయితీని వినియోగించుకోవాలని కోరుతూ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌కు పన్ను బకాయి ఉన్నవారు నెలాఖరుకు ఒకేసారి చెల్లిస్తే ఇప్పటి వరకు వారికి ఉన్న వడ్డీ అంతా మాఫీ అవుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ పన్ను చెల్లించాల్సిన వారు కూడా నెలాఖరుకు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను,



ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్ సుజాత

చెల్లించేవారి కోసం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, కార్పొరేటర్లు తాడికృష్ణలత, బేతంశెట్టి శైలజ, కండె స్వాతి, గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, ఆదిపూడి గిరిజా శంకర్ శాండిల్య, గోపిరెడ్డి గోపాలరెడ్డి, చింతపల్లి గోపి, బెంగళూరు నర్సయ్య, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడండి

- 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ రంగాన్ని కాపాడాలని, కౌలు రైతులు, రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సమావేశం ఎస్‌కె.మాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వి.బాలకోటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలని, మోడీ తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి.. ఆ చట్టాలనే రద్దు చేసేంతవరకు ఉద్యమించారన్నారు. ఈ ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పకుండా లాభసాటిగా మార్చేందుకు చర్యలు చేపడతామని లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చిందన్నారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేస్తామని హామీ ఇచ్చింద



మాట్లాడుతున్న బాలకోటయ్య

న్నారు. ఉద్యమ సందర్భంలో మరణించిన రైతుల కుటుంబాలను ఆదుకుంటామని, పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చి.. సంవత్సరం పైబడి గడుస్తున్నా ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతాంగ ఉద్యమ సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగం లాభసాటిగా మారాలంటే కౌలు రైతులు, రైతులకు రుణమాఫీ చేయాలని, కనీసం మద్దతు ధర చట్టం తేవాలన్నారు. డిమాండ్స్ సాధన కోసం జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అకాల వర్షాలతో దినదిన గండం

పంటలను కాపాడుకోలేక రైతుల అవస్థలు

ప్రజాశక్తి-పర్చూరు

అకాల వర్షాలు రైతులను నష్టాలపాల్జేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలను కాపాడుకునేందుకు రైతులు రాత్రింబవళ్లు నానాఅవస్థలు పడ్డారు. గండం గడిచిందనుకునే సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం మబ్బులు పట్టడం, ఉరుములు, మెరుపులు, గాలుల తీవ్రతతో వర్షం కురిసింది. కొద్దినిమిషాల సమయంలోనే పంటలన్నీ తడిచిపోయాయి. చేలల్లో కోతకు వచ్చిన మిరప, పండిపోతున్న పొగాకును ఎలా కాపాడుకోవాలో అర్థం కాకుండా తలలు పట్టుకున్న తరుణంలో వచ్చిన భారీ వర్షం రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. పంటకు వచ్చిన మొక్కజొన్న పైరు నేలవాలింది. పందిళ్ళకు ఉన్న పొగాకు తాళ్లు తడిచిపోవటంతో మడ్డి కారిపోయి



వర్షాల కారణంగా నేలవాలిన మొక్కజొన్న పంట

నేలకొరిగాయి. కోతకు వచ్చిన మిరప పొగాకు నాణ్యత వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిరప కల్లాల చుట్టూ వర్షపు నీరు చేరింది. ఈ నెల 26వ తేదీ వరకు వర్షాలు పడతాయనే వాతావరణ సూచనలు రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.

సేంద్రీయ వ్యవసాయాన్ని పెంపొందించండి

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సేంద్రీయ వ్యవసాయాన్ని జిల్లాలో పెంపొందించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆర్‌బికె పరిధిలో అర ఎకరా నుండి ఎకరాలోపు సేంద్రీయ వ్యవసాయం కచ్చితంగా సాగు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులను అందజేయాలని, పాత కార్డులను రెన్యువల్ చేసి రైతులకు పంట రుణాలను ఇప్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతు ఉత్పత్తి సంఘాలను (ఎఫ్.పి.జి) ఏర్పాటు చేసి రైతులకు రుణాలు ఇప్పించాలన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జెసి ఎం. అభిషిక్త్ కిషోర్, డిఆర్‌డిఎ పీడీ బి.బాబూరావు, పి.డి.సి.సి. బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీ రాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్. ఏపిఎంఐపి పీడీ బి. రవీంద్ర బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి గ్లోరియా పాల్గొన్నారు.